29.05.2004

ఆర్‌బిఐ/ 2004/227

యుబిడి నెం. యుబిడి బిపిడి పిసిబి. సర్క్. 48/09/161.00/2003-04

ప్రాథమిక (పట్టణ) సహకార బ్యాంకుల

ప్రధాన కార్యనిర్వహణాధికారులకు

ఆర్యా,

**మీవితె/కెవైసి మార్గదర్శకాలు - అనువర్తన**

18.9.2002 గస్తీ పత్రంలో యుబిడినెం డిఎస్.పిసిబి.సర్క్.17/13.01.00/2002.03 పట్టణ సహకార బ్యాంకులు ఖాతాలు తెరిచేప్పుడు పాటించాల్సిన **మీవితె/కెవైసి** మార్గదర్శకాలను వివరించాం. వాటిని అనువర్తించేప్పుడు నగర సహకార బ్యాంకులు వినియోగదారు గురించి అదనపు వ్యక్తిగత సమాచారాన్ని రాబడతారు.

2. శ్రీ ఎస్.ఎస్.తారాపోరే అధ్యక్షతన జరిగిన ప్రజాసేవల విధానాల, ఆచరణల ఆడిట్ సంఘం పరిశీలనల్లో వినియోగదారు నుంచి గ్రహించిన సమాచారాన్ని బ్యాంకులు వివిధ ఉత్పత్తులకు మారు అమ్మకం చేస్తున్నాయని, కొన్ని సార్లు సమాచారం ఇతర ఏజన్సీలకు అందిస్తున్నాయని గమనించింది. **కెవైసి/మీవితె** అనువర్తన సమాచారాన్ని గోపనీయంగా ఉంచాలి. వాటి వివరాలను మారు అమ్మకానికి లేదా ఇతర ప్రయోజనాలకు ఉపయోగించకూడదు. అట్లా చేస్తే వినియోగదారు గోపనీయత విధులు ఉల్లంఘించినట్లే. పట్టణ సహకార బ్యాంకులు వారి శాఖలను కఠినంగా అనువర్తన విధులు పాటించమని కోరాలి.

**3. కెవైసి/మీవితె** అవసరాలకు కాకుండా అదనపు సమాచారం వినియోగదారు నుంచి బ్యాంకులు సేకరించదలిస్తే అది ఖాతా తెరవడంలో భాగం కారాదు. ఆ సమాచారం విడిగా సేకరించాలి. స్వచ్ఛందంగానే దీన్ని సేకరించాలి. అట్లా సేకరించడానికి ఉన్న ప్రయోజనం వివరించి నిర్దిష్ట ఉపయోగాలకు వారి ఆమోదం తీసుకొని సమాచారం రాబట్టాలి.

4. మండలి/పరిపాలనాధికారుల ద్వారా బ్యాంకుల్లో ప్రస్తుత అమలులో ఉన్న ఆచరణలను బ్యాంకులు పరిశీలింపచేయాలి. అనువర్తనకు తగిన సూచనలను జారీచేయమనాలి.

5. ఈ మాస్టర్ సర్క్యులర్ (గస్తీ పత్రం) అందిందని మా ప్రాంతీయ కార్యాలయాలకు

తెలియజేయండి.

మీ విధేయుడు

**(ఎస్. కరుప్పస్వామి)**

చీఫ్ జనరల్ మేనేజర్-ఇన్‌చార్జి